**Code: 080/ET/R/BL**

# FACULTY OF COMMERCE

## B.Com., III-Semester (Regular/ Backlog) Examinations, Nov./ Dec.,-2019

## Advanced Accounting

**Time: 3 Hours** **Max Marks: 80**

### Section - A (Short Answer Type) 5 x 4=20M

**Note:** Answer any **FIVE** of the following questions in not exceeding 20 lines each.
**సూచన:** క్రింది వానిలో ఏవేని **ఐదు** ప్రశ్నలకు ఒక్కోదానికి 20 పంక్తులకు మించని జవాబు వ్రాయుము.

1. Explain the treatment of goodwill at the time of retirement of a partner.
   భాగస్థుని విరమణ సమయంలో గుడ్‌విల్‌ను ఏవిధంగా పరిగణిస్తారో వివరించుము.
2. What is Garner Vs Murray case? What is its ruling?
   గార్నర్ Vs ముర్రే కేసు అనగా నేమి? దాని రూలింగ్ ఏమిటి?
3. Give the journal entries for forfeiture and re-issue of forfeited shares.
   వాటాల జప్తు మరియు వాటి జారీకి సంబంధించి చిట్టాపద్దులు వ్రాయుము.
4. What do you understand by profits prior to and after incorporation? How do you calculate them?
   నమోదుకు ముందు మరియు తరువాత లాభాలు అనగా నీకేమి తెలియును? వాటిని ఏవిధంగా లెక్కిస్తారు?
5. A, B and C are partners sharing profits in the ratio of 3:2:1. D is admitted as a partner with 1/6th share. Calculate the new profit-sharing ratio and sacrificing ratio.
   A, B, C లు లాభాలను 3:2:1 నిష్పత్తిలో పంచుకునే భాగస్థులు. వారు D ని 1/6వ వంతు వాటాకు కొత్త భాగస్థునిగా చేర్చుకున్నారు. ఈ వివరాల నుండి కొత్త లాభనష్టాల నిష్పత్తి మరియు త్యాగ నిష్పత్తిని కనుగొనుము.
6. X Ltd., issued 2,000 shares of Rs.10 each as fully paid to the promoters for their services and issued 1,000 shares of Rs.10 each credited as fully paid to the underwriters for their underwriting services. Journalize the transactions.
   X లిమిటెడ్ ప్రమోటర్ల సేవలకు ఒక్కొక్కటి రూ॥.10 చొప్పున పూర్తిగా చెల్లించిన 2,000ల వాటాలను జారీ చేసింది. అదే విధంగా చందాపూచీదార్లకు కూడ వారి సేవలకు వాటా ఒకటికి రూ॥.10ల చొప్పున 1,000 వాటాలను కేటాయించింది. ఈ వ్యవహారాలకు చిట్టాపద్దులు వ్రాయుము.
7. How would you show the following two items in a balance sheet of a company as at 31st March, 2019.
   31.3.2019న ఉన్న ఒక కంపెనీ ఆస్తి అప్పుల పట్టీలో క్రింది అంశాలను ఏవిధంగా చూపుతావు?

   General Reserve (1st April, 2018): Rs.2,00,000.
   సాధారణ రిజర్వు (1.4.2018): రూ॥.2,00,000

   Profit & Loss Account (Debit Balance) for 2018-2019: Rs.1,50,000.
   2018–2019 సంవత్సరానికి లాభనష్టాల ఖాతా (డెబిట్ నిల్వ): రూ॥.1,50,000
8. From the given information calculate goodwill at 4 years purchase of super profit.
   క్రింది వివరాల నుండి నాలుగు సంవత్సరాల అదనపు లాభాల కొనుగోలుగా గుడ్‌విల్‌ను లెక్కించుము.

   Adjusted Average Profit (సర్దుబాటు చేసిన సగటు లాభం) : Rs.2,58,000

   Normal Profit (సాధారణ లాభం) : Rs.1,94,000.

### Section - B (Essay Answer Type) 5 x 12=60M

**Note:** Answer the following questions in not exceeding 4 pages each.
**సూచన:** క్రింది ప్రశ్నలకు ఒక్కో దానికి 4 పేజీలకు మించని జవాబు వ్రాయుము.

9. a) What are the essential features of a Partnership? Give the provisions of Partnership Act, 1932 applicable when there is no agreement between the partners.
   భాగస్వామ్య వ్యాపార లక్షణాలేవి? భాగస్థుల మధ్య ఒప్పందం లేనపుడు భాగస్వామ్య చట్టం, 1932 లో పొందుపరచిన ఏర్పాట్లను తెల్పుము.

   **OR(లేదా)**

   b) On 1st April, 2018, A and B entered into a partnership contributing Rs.24,000 and Rs.10,000 respectively. According to the deed, the interest on capital and drawings is to be charged @ 8% per annum. A and B shall reserve a monthly salary of Rs.2,000 each. A is entitled to 3/5th and B is entitled 2/5th of profits.

1.4.2018న A, B లు వరుసగా రూ॥.24,000లు మరియు రూ॥.10,000ల పెట్టుబడిని సమకూర్చుతూ భాగస్వామ్య వ్యాపారంలో ప్రవేశించారు. ఒప్పందం ప్రకారం మూలధనం మరియు సొంతవాడకాలపై సంవత్సరానికి 8% వడ్డీని ఛార్జ్ చేయవలెను. A, B లకు నెలకు రూ॥.2,000ల జీతాన్ని ఒక్కొక్కరికి ఇవ్వాలి. A, B లు లాభనష్టాలను వరుసగా 3:2 నిష్పత్తిలో పంచుకుంటారు.

During the year:

i) 'A' withdrew Rs.8,000 from his capital on permanent basis on 1st October, 2018 and on the same date 'B' introduced Rs.4,000 as additional capital.
1.10.2018 A తన మూలధనం నుండి శాశ్వతంగా రూ॥.8,000లు వెనుకకు తీసుకున్నాడు. అదే రోజున B రూ॥.4,000లను అదనపు మూలధనంగా సమకూర్చాడు.

ii) 'A' withdrew Rs.3,000 at the end of each quarter and B withdrew Rs.6,000 at the end of each half year.
ప్రతి మూడు నెలల చివరిలో A రూ॥.3,000, ప్రతి ఆరు నెలల చివరిలో B రూ॥.6,000లు సొంతానికి తీసుకున్నారు.

iii) The profits for the year before any adjustments is made was Rs.60,000.
పై సర్దుబాట్లకు ముందు ఈ సంవత్సర లాభం రూ॥.60,000.

Prepare profit and loss appropriation account and capital accounts of partners when the capitals are fixed and fluctuating.
పై వివరాల నుండి లాభ నష్టాల సర్దుబాటు ఖాతాను తయారు చేసి, స్థిర మరియు అస్థిర మూలధన పద్ధతిలో భాగస్థుల మూలధనం ఖాతాలను తయారు చేయుము.

10. a) Why is a partnership firm dissolved? Explain how the accounts are settled when a partnership firm dissolved.
భాగస్వామ్య సంస్థ ఎందుకు రద్దవుతుంది? అది రద్దయినపుడు ఖాతాలు ఏవిధంగా పరిష్కారం చేస్తారో వివరించుము.

**OR(లేదా)**

b) Following is the balance sheet as on 31st March, 2018 of a firm having three partners Alfa, Beta and Gama sharing profits and losses equally.
31.3.2018 నాటి ఆల్ఫా, బీటా & గామాలు సమాన భాగస్థులుగా ఉన్న ఒక సంస్థ ఆస్థి అప్పుల పట్టీ క్రింది విధంగా ఉన్నది.

| Liabilities (అప్పులు) | (Rs.) | Assets (ఆస్థులు) | (Rs.) |
|---|---|---|---|
| Sundry Creditors (వివిధ ఋణదాతలు) | 20,000 | Cash (నగదు) | 3,120 |
| Loan (ఋణం) | 10,000 | Stock (సరుకు) | 14,630 |
| Capital: | | Debtors (ఋణగ్రస్తులు) | 4,720 |
| Alfa (ఆల్ఫా) | 8,000 | Machinery (యంత్రాలు) | 10,530 |
| Beta (బీటా) | 6,000 | Profit & Loss Account (లాభనష్టాల ఖాతా) | 12,000 |
| Gama (గామా) | 1,000 | | |
| | 45,000 | | 45,000 |

Beta was insolvent and the firm was dissolved. Stock was sold for Rs.9,900 while machinery fetched Rs.5,000. Rs.4,000 were received from debtors. Realization expenses totalled Rs.220. Nothing could be recovered from Beta. Close the books of the firm.
బీటా దివాలా తీయడంతో సంస్థ రద్దయింది. సరుకును రూ॥.9,900 మరియు యంత్రాలను రూ॥.5,000లకు అమ్మారు. ఋణగ్రస్తుల నుండి రూ॥.4,000లు వసూలయ్యాయి. పరిష్కార ఖర్చులు రూ॥.220. బీటా నుండి ఏమీ వసూలు కాలేదు. పై వివరాల నుండి సంస్థ పుస్తకాలను మూసివేయుము.

11. a) What are Bonus Shares? Why are they issued? Explain the guidelines of SEBI for issue of Bonus Shares.
బోనస్ వాటాలు అనగా నేమి? వాటిని ఎందుకు జారీ చేస్తారు? వాటి జారీకి సంబంధించి SEBI మార్గదర్శకాలను వివరించుము.

**OR(లేదా)**

b) Akshara Computers Ltd., issued 20,000 equity shares of Rs.10 each at 10% discount. The net amount payable as follows:
అక్షర కంప్యూటర్స్ లిమిటెడ్ 20,000 ఈక్విటీ వాటాలను ఒక్కొక్కటి రూ॥. 10ల చొప్పున 10% డిస్కౌంటుకు జారీ చేసింది. చెల్లింపులు క్రింది విధంగా జరగాలి.

| | **(Rs.)** |
|---|---|
| On application (దరఖాస్తుపై) | 3 |
| On allotment (కేటాయింపుపై) | 2 (After discount Rs.1) (రూ॥1 డిస్కౌంటు తర్వాత) |
| On first call (మొదటి పిలుపుపై) | 2 |
| On final call (తుది పిలుపుపై) | 2 |

Applications were received for 16,000 shares and allotted to all the applicants. A shareholder holding 200 shares did not pay final call. His shares were forfeited. Out of these, 100 shares were reissued to Ms. Sonia at Rs.7 per shares as fully paid.
Give journal entries and show necessary accounts in the books of the company.
16,000 వాటాలకు దరఖాస్తులు రాగా అందరికీ వాటాలను కేటాయించారు. 200 వాటాలు కలిగి ఉన్న ఒక వాటాదారుడు తుది పిలుపు సొమ్ము చెల్లించక పోవడంతో అతని వాటాలను జప్తు చేసారు. ఇందులో 100 వాటాలను సోనియాకు వాటా ఒకటికి రూ॥. 7ల చొప్పున పూర్తిగా చెల్లించినవిగా తిరిగి జారీ చేసారు.
పై వివరాల నుండి కంపెనీ పుస్తకాలలో చిట్టా పద్దులు వ్రాసి, అవసరమైన ఖాతాలను చూపుము.

12. a) Explain the general instructions for preparation of profit and loss account and balance sheet issued by Companies Act, 2013.
కంపెనీల చట్టం–2013 ప్రకారం లాభనష్టాల ఖాతా మరియు ఆస్తి అప్పుల పట్టీని తయారు చేయడానికి జారీ చేసిన సాధారణ సూచనలను వివరించుము.

**OR(లేదా)**

b) The following are the balances of Lishanth Co. Ltd., as on 31st March, 2018.
31.3.2018న ఉన్న లిషాంత్ కంపెనీ లిమిటెడ్ వారి పుస్తకపు నిల్వలు క్రింది విధంగా ఉన్నాయి.

| Credit (క్రెడిట్) | (Rs.) | Debit (డెబిట్) | (Rs.) |
|---|---|---|---|
| Share capital (Rs.10 per share) వాటా మూలధనం (వాటా ఒక్కింటికి రూ॥. 10) | 50,00,000 | Premises (ఆవరణలు) | 30,72,000 |
| 12% Debentures (12% డిబెంచర్లు) | 20,00,000 | Plant (ప్లాంటు) | 33,00,000 |
| Profit and loss account (లాభనష్టాల ఖాతా) | 4,00,000 | Stock (సరుకు) | 7,50,000 |
| Bills payable (చెల్లింపు బిల్లులు) | 3,70,000 | Debtors (ఋణగ్రస్తులు) | 8,70,000 |
| Creditors (ఋణదాతలు) | 4,00,000 | Goodwill (గుడ్‌విల్) | 2,50,000 |
| Sales (అమ్మకాలు) | 41,50,000 | Cash and Bank (నగదు & బ్యాంకు) | 5,44,000 |
| General reserve (సాధారణ రిజర్వు) | 2,50,000 | Calls in Arrear (పిలుపులలో బకాయిలు) | 75,000 |
| Bad-debts provision on 1.4.2017 1.4.2017న రానిబాకీల ఏర్పాటు | 35,000 | Interim dividend paid చెల్లించిన మధ్యకాలిక డివిడెండు | 3,92,500 |
| | | Purchases (కొనుగోళ్ళు) | 18,50,000 |
| | | Preliminary Expenses (ప్రాథమిక ఖర్చులు) | 50,000 |
| | | Wages (వేతనాలు) | 9,79,800 |
| | | General Expenses (సాధారణ ఖర్చులు) | 68,350 |
| | | Salaries (జీతాలు) | 2,02,250 |
| | | Bad-debts (రానిబాకీలు) | 21,100 |
| | | Debentures interest paid చెల్లించిన డిబెంచర్లపై వడ్డీ | 1,80,000 |

**Contd....3/4**

Other information (ఇతర సమాచారం):

i) Depreciate Plant by 15%.
ప్లాంటుపై 15% తరుగుదల కట్టాలి.

ii) Write off Rs.5,000 from preliminary expenses.
ప్రాథమిక ఖర్చుల నుండి రూ॥.5,000లు రద్దు చేయాలి.

iii) Half years debentures interest due.
అర్ధ సంవత్సరం డిబెంచర్లపై వడ్డీ బకాయి ఉన్నది.

iv) Create 5% provision on debtors for doubtful debts.
సంశయాత్మక బాకీల కొరకు ఋణగ్రస్తులపై 5% ఏర్పాటు చేయాలి.

v) Provide for income tax @ 30%.
30% ఆదాయపు పన్ను కొరకు ఏర్పాటును చూపాలి.

vi) Stock on 31st March, 2018 was Rs.9,50,000.
31.3.2018న ఉన్న ముగింపు సరుకు రూ॥.9,50,000

vii) The board declared a dividend of 12% on paid up capital including interim dividend.
బోర్డు చెల్లించిన మూలధనంపై 12% డివిడెండు (మధ్యకాలిక డివిడెండుతో సహా)ను ప్రకటించింది.

Prepare final accounts of the company as per the requirements of the Companies Act, 2013.
పై వివరాల నుండి కంపెనీల చట్టం, 2013 ప్రకారం ముగింపు లెక్కలను తయారు చేయుము.

13. a) What is the need for valuation of Goodwill? Explain the various methods of valuing goodwill.
గుడ్‌విల్ మూల్యాంకన ఆవశ్యకత ఏమిటి? దాని మూల్యాంకనముకు గల వివిధ పద్ధతులను వివరించుము.

**OR(లేదా)**

b) ABC Ltd., has a paid up capital of Rs.3,00,000 divided into 30,000 equity shares of Rs.10 each and 5% 1,000 preference shares of Rs.100 each. The company has Rs.1,00,000 debentures, the interest payable is 10% p.a. During the year 2017-18, the company earned a profit of Rs.1,60,000 before charging interest. The company declared dividend at the rate of Rs.2 per share for the last year. The normal rate of return is 20%. Tax rate of 30%.
Calculate value per share under Earning Yield method and Dividend Yield method.
కంపెనీ చెల్లించిన మూలధనం రూ॥.3,00,000లు. ఇందులో 30,000 ఈక్విటీ వాటాలు ఒక్కొక్కటి రూ॥.10 చొప్పున మరియు 5% 1,000 ఆధిక్యపు వాటాలు ఒక్కొక్కటి రూ॥.100 చొప్పున ఉన్నాయి. కంపెనీ రూ॥.1,00,000 డిబెంచర్లు కూడ కలిగి ఉంది. వీటిపై సంవత్సరానికి 10% వడ్డీ చెల్లించాలి. 2017-18 సంవత్సరంలో వడ్డీ చెల్లింపు చేయక ముందు కంపెనీ రూ॥.1,60,000 లాభాన్ని ఆర్జించింది. గత సంవత్సరం కంపెనీ వాటా ఒక్కింటికి రూ॥.2ల డివిడెండును ప్రకటించింది. సాధారణ రాబడి రేటు 20%. పన్ను రేటు 30%.
పై వివరాల నుండి సంపాధన రాబడి మరియు డివిడెండు రాబడి పద్ధతులలో వాటా విలువను లెక్కించుము.